# 1 ఆకారాలు - ఆకృతులు



షాలిని, రజని లకు బొమ్మలు గీయడమంటే ఇష్టం. వాళ్ల టీచర్ ఒక రోజు కుర్చీ బొమ్మను ఇంటి దగ్గర గీసి తీసుకురమ్మని అందరికీ తరగతిలో చెప్పింది.

మరుసటి రోజు షాలిని రెండు బొమ్మలను గీసి తెచ్చింది.

వాటిలో ఒక బొమ్మను రజని చూసి “ఇది కుర్చీ బొమ్మకాదు కదా?” అంది.

“అది కుర్చీ బొమ్మయే...!” అని షాలిని అంది

“మీరేం మాట్లాడు కుంటున్నారు?” అని టీచర్ వారిని అడిగింది.

రజని ఆ బొమ్మను టీచరుకు చూపింది.

*నిజంగానే షాలిని కుర్చీ బొమ్మే గీసిందా...? మీరేం అనుకొంటున్నారు?*



అది చూసిన టీచర్ “అది కుర్చీ బొమ్మే... పై నుండి చూసినపుడు కుర్చీ అలా కనిపిస్తుంది” అంది.

పూజ, రీనా కుర్చీ బొమ్మలను ఈ విధంగా గీసారు.





ముందు నుండి






ప్రక్క నుండి

మీరెపుడైనా కుర్చీని ప్రక్కలనుండి, పైనుండి, ముందునుండి చూసారా?

అన్ని వైపుల నుండి చూసినపుడు కుర్చీ ఒకే విధంగా కన్పిస్తుందా? వేరు వేరుగా కన్పిస్తుందా?

SCERT, TELANGANA

1. **కింద ఉన్న ఇంటి బొమ్మలు చూడండి. వీటిలో ఏది పై నుండి, ఏది ముందు నుండి, ఏది ప్రక్క నుండి చూసి గీయబడిందో గుర్తించండి. వాటి పేర్లను గడిలో రాయండి.**






2. **కింది వస్తువులను గుర్తించండి.**

(i) కింద గీసిన వస్తువుల బొమ్మలు చూడండి. వీటిని ఒక వైపు నుండి చూసినపుడు ఇలా కన్పిస్తాయి. వీటిని గుర్తించి గడిలో రాయండి.









SCERT, TELANGANA


(ii) కింద గీసిన వస్తువుల బొమ్మలు చూడండి. వీటిని పై నుండి చూసినపుడు ఇలా కన్పిస్తాయి. వీటిని గుర్తించండి. పేర్లను ఖాళీగడిలో రాయండి.













(iii) ఒక టేబులును పై నుండి, ప్రక్క నుండి చూసినపుడు ఎలా కన్పిస్తుందో ఊహించండి. సరైన బొమ్మను ఖాళీగళ్లలో గీయండి.

| | |
|---|---|
| | |
| పై నుండి చూసినపుడు | ప్రక్క నుండి చూసినపుడు |

SCERT TELANGANA

## కృత్యం-1



(i) బొమ్మను గీద్దాం.

ఒక అగ్గి పెట్టె తీసుకోండి. దానిని కాగితం పై ఉంచి కింద చూపిన విధంగా అంచులవెంబడి గీయండి. ఏర్పడిన ఆకారాలను పరిశీలించండి.







(ii) చేతి గాజును తీసుకోండి, దాని అంచువెంబడి గీయండి. ఏర్పడిన ఆకారాన్ని పరిశీలించండి.




SCERT, TELANGANA

(iii) కింద పట్టికలో కొన్ని వస్తువులు ఇవ్వబడినవి. వాటిని కాగితంపై ఉంచి దాని అంచువెంబడి బొమ్మను గీయగా, ఏర్పడిన ఆకారాన్ని గుర్తించి పట్టికలో గీయండి.

| వస్తువు | బొమ్మ యొక్క ఆకారం |
|---|---|
|  | |
|  | |
|  | |

**3. వస్తువులలోని ఆకారాలను చూద్దాం.**




ఒక అగ్గి పెట్టెను తీసుకోండి. దానిని కింద చూపిన విధంగా బయటి భాగాన్ని తెరవండి. ఎలా కనిపిస్తుందో చూడండి.



SCERT, TELANGANA

(i) కింది వస్తువులను చూడండి. వాటిని పటంలో చూపినట్లు తెరిస్తే అవి ఎలా కన్పిస్తాయి? సరైన దానిని గుర్తించండి. ఖాళీగడిలో (✓) చేయండి.

| | | |
|---|---|---|
|  పుస్తకం |  ☐ |  ☐ |
|  అగ్గి పెట్టె అర |  ☐ |  ☐ |

(ii) ఒక టూత్‌పేస్టు బాక్సు, సబ్బు కవరు, చాక్‌పీస్ డబ్బా మరియు ఒక బిస్కెట్ పాకెట్ కవరులను సేకరించండి. వాటిని తెరిచినపుడు ఎలా కనిపిస్తాయో గుర్తించండి. వాటి ఆకారాలను గీయండి.



**4. ముగ్గులలోని ఆకారాలను గమనిద్దాం.**

సీత, గీతలకు ముగ్గులు వేయడమంటే ఎంతో ఇష్టం. పండగ రోజు వారు ముగ్గులు వేస్తున్నారు. వారు వేసిన ముగ్గును గమనిద్దాం...




 ఈ ఆకారాలను పై ముగ్గులో గుర్తించండి.

SCERT TELANGANA

(i) ఆకారాన్ని గుర్తించి రంగులు వేయండి.


★ నలుపు, ▲ ఆకుపచ్చ, ● ఎరుపు, ■ పసుపుపచ్చ, ▬ నీలి

కింది బొమ్మలో పై ఆకారాలను గుర్తించండి, ఆ ఆకారాలను అవే రంగులతో నింపండి.




**5. పుల్లలతో ఆడుకుందాం**

సురేష్ అగ్గి పుల్లలతో కింది ఆకారాలను ఏర్పరిచాడు.



4 పుల్లలతో



6 పుల్లలతో



3 పుల్లలతో

SCERT, TELANGANA

( i ) అగ్గిపుల్లలతో ఆకారాలు ఏర్పరచండి.

(అ) 8 పుల్లలతో □ ను ఏర్పరచండి.

(ఆ) 8 పుల్లలతో ▭ ను ఏర్పరచండి.

(ఇ) 5 పుల్లలతో △ ను ఏర్పరచండి.

(ఈ) 12 పుల్లలతో ▭ ను ఏర్పరచండి.

(ఉ) 12 పుల్లలతో △ ను ఏర్పరచండి.

(ఊ) 12 పుల్లలతో □ ను ఏర్పరచండి.

( ii ) (అ) 8 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు? జవాబును ప్రక్క గడిలో రాయండి.


(ఆ) 5 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు? జవాబును ప్రక్క గడిలో రాయండి.

(ఇ) 12 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు? జవాబును ప్రక్క గడిలో రాయండి.


(ఈ) 6 పుల్లలతో ఎన్ని రకాల ఆకారాలను ఏర్పరచగలవు? జవాబును ప్రక్క గడిలో రాయండి.

SCERT, TELANGANA


**6.** **వేర్వేరు ఇండ్లలో గల మూడు రకాల బిళ్లపెంకులను పరచిన నేలలను చూడండి. అందులో గల బిళ్ల పెంకుల ఆకారాన్ని గుర్తించండి. ఆ ఆకారాన్ని కింది ఖాళీలో గీయండి.**



ఈ నేల ______________ ఆకారం గల బిళ్లపెంకులతో ఏర్పడింది



ఈ నేల ______________ ఆకారం గల బిళ్లపెంకులతో ఏర్పడింది



ఈ నేల ______________ ఆకారం గల బిళ్లపెంకులతో ఏర్పడింది

## కృత్యం-2

పూజ తన తమ్మునితో కలిసి ఒక కాగితం పై అగ్గిపెట్టెలను వరుసలలో పేర్చుతున్నారు.



వీరు వాటిని ఎలాంటి సందులు లేకుండా వరుసలలో పేర్చగలరా?


అలాగే కొన్ని చేతి గాజులు తీసుకొని కూడా వరుసలలో పేర్చుతున్నారు.

వీటిని కూడా వారు సందులు లేకుండా వరుసలలో పేర్చగలరా?

SCERT, TELANGANA


## కృత్యం-3

ఒక కాగితం తీసుకోండి. దానిని కింద చూపిన విధంగా మడవండి, పడవను తయారుచేయండి.



(1) (2) (3) (4) (5) (6) (7)


ఇంకొక కాగితాన్ని తీసుకోండి, పై బొమ్మలను చూడకుండా పడవను తయారు చేయండి. అలాగే మరొక కాగితంతో రాకెట్‌ను తయారు చేయండి.




## ఇవి చేద్దాం...


1. కింద వివిధ రంగులతో ఆకారాలు ఇవ్వబడినాయి. ప్రక్కనున్న బొమ్మలో ఆ ఆకారాలను గుర్తించి అవే రంగులతో నింపండి.

(అ) 

(ఆ) 

(ఇ) 

(ఈ) 



2. 10వ పేజీలో ఇచ్చిన నెమలి బొమ్మను చూడండి. కింది వాటికి జవాబులు రాయండి.


(అ) ▭ లు ఎన్ని ఉన్నాయి? ________________

(ఆ) ○ లు ఎన్ని ఉన్నాయి? ________________


(ఇ) △ లు ఎన్ని ఉన్నాయి? ________________

(ఈ) □ లు ఎన్ని ఉన్నాయి? ________________

3. కింద ఇచ్చిన ప్రతి ఆకారంలో ▭ లు ఎన్ని ఉన్నాయి? వాటిని లెక్కించి ఖాళీలలో రాయండి.




____________




____________

4.. కింద ఇచ్చిన ప్రతి ఆకారంలో △ లు ఎన్ని ఉన్నాయి? వాటిని లెక్కించి ఖాళీలలో రాయండి.



____________




____________

5. లెక్కించండి, రాయండి.

(అ) ▭ లు ____________ ఉన్నాయి.

(ఆ) △ లు ____________ ఉన్నాయి.

(ఇ) □ లు ____________ ఉన్నాయి.



SCERT, TELANGANA